క్లుప్తంగా

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

నూజివీడు: ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీ కోసం)లో వచ్చే అర్జీలను గడువులోగా అధికారులు పరిష్కరించాలని ఆర్డీఓ వై.భవానీ శంకరి ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలపై 11 అర్జీలు వచ్చాయన్నారు. డీఎల్‌డీఓ వెంకటరత్నం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చిలుకూరి భాస్కరరెడ్డి, హెచ్‌ఓ ఆర్.హేమ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

తిరువూరు: తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ప్రకాష్‌బాబుకు రెవెన్యూ సమస్యలపై రైతులు నాలుగు అర్జీలు సమర్పించారు. ఎంఈఓ శ్యాంసుందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రీవెన్స్ డేకు అధికారులు అధికశాతం గైర్హాజరయ్యారు.

కల్యాణ మండపం నిర్మాణానికి రూ.1.01 లక్షల వితరణ



మెట్టగుట్ట(గంపలగూడెం): మండలంలోని పెనుగొలను శివారు మెట్టగుట్టపై విరాజిల్లుతున్న శ్రీ శేషాచల శ్రీనివాస స్వామి ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండప నిర్మాణానికి భక్తుడు రూ.1.01 లక్షలు సోమవారం వితరణగా అందజేశారు. హైదరాబాద్ సమీపంలోని మణికొండకు చెందిన స్వర్గీయ చిన్నం లక్ష్మీ సరోజిని జ్ఞాపకార్థం భర్త చిన్న పూర్ణచంద్రరావు నగదును ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జొన్నల ప్రతాపరెడ్డికి అందజేశారు.

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

గానుగపాడు(తిరువూరురూరల్): మండలంలోని గానుగపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నాణేల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశం బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు రాంప్రదీప్ ఈ ప్రదర్శన నిర్వహించారు. 125 దేశాలకు చెందిన నాణేలను ప్రదర్శనలో ఉంచారు. నాణేల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. హెచ్‌ఎం ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బోటనీ ప్రాజెక్టు ఫెలో నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ ప్రాజెక్టు ఫెలో నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్ష అభియాన్(రూసా) ఆర్థిక సహాయంతో ప్రారంభమవుతున్న తూర్పు కనుమల్లో లభించే అంతరించిపోతున్న ఆర్కిడ్ మొక్కల గుర్తింపు, వాటి అధ్యయనం అనే అంశంపై ప్రాజెక్టులలో పని చేయడానికి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు పీజీ బోటనీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ, సంస్థ నుంచి పూర్తి చేసి ఉండాలని చెప్పారు. పూర్తి వివరాలకు 94409 45934 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నోట్ బుక్స్, భోజనం ప్లేట్లు అందజేత

ఆగిరిపల్లి: ఈదులగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో సోమవారం విద్యార్థులకు నోటుబుక్స్, భోజనం ప్లేట్లు అందజేశారు. విజయవాడ లయన్స్ క్లబ్ సభ్యులు ఓగిరాల సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయుడు అంకం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు పుస్తకాలు, భోజనం ప్లేట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ ఆనంద్ కుమార్ దాతలను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిట్నేని శేషగిరిరావు, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ అన్నె కుసుమ, హెచ్‌ఎం తాడి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి డాక్టర్ వైఎస్సార్

వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు



నూజివీడులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, నాయకులు

నూజివీడు: ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన దివంగత సీఎం వైఎస్సార్ పేదల పక్షపాతి అని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి ఉత్సవాలను సోమవారం నూజివీడు, తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో వాడవాడలా నిర్వహించారు. పట్టణంలోని బాపూనగర్‌లోని వైఎస్ విగ్రహానికి మేకా ప్రతాప్ పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నగాంధీ బొమ్మ సెంటర్ పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్రతాప్ మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి మొహంలో, ప్రతి రైతు జీవితంలో వెలుగులు నింపిన వైఎస్సార్‌ను రాష్ట్ర ప్రజలు మరువలేరన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, జెడ్పీ వైస్ చైర్మన్ గుడిమళ్ల కృష్ణంరాజు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ, లాం ప్రసాదరావు, కౌన్సిలర్లు ప్రదీప్, అంజూ, నాయకులు షేక్ యూనస్‌పాషా(గబ్బర్), పగడాల సత్యనారాయణ, మలిశెట్టి బాబీ, బసవా వినయ్, గాదెరెడ్డి రంజిత్‌రెడ్డి, కోడూరి శివప్రసాద్‌రెడ్డి, కంచర్ల లవకుమార్, చేబత్తిన మున్నా, తలారి సతీష్, ముల్లంగి జమలయ్య, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఈదర, అడవి నెక్కలం గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఎంపీపీ గోళ్ల అనూష పాల్గొని నివాళులర్పించారు. నెక్కలం గొల్లగూడెంలో జెడ్పీటీసీ సభ్యుడు వీరబాబు, సర్పంచ్ లింగవరపు రమేష్ ఆధ్వర్యంలో, కృష్ణవరంలో సర్పంచ్ రాంబాబు, సగ్గురులో సర్పంచ్ దిలీప్, నరసింగపాలెంలో సర్పంచ్ మొగదాటి పురుషోత్తం ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

మైలవరం: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని, ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన మహానేత దివంగత వైఎస్సార్ అని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు తెలిపారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మైలవరంలోని పార్టీ కార్యాలయం, స్థానిక ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద, పాత ఆస్పత్రి సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చడమే ఆయనకు మనమిచ్చే గౌరవం అన్నారు. వెల్వడం, తోలుకోడు, పుల్లూరు, మొర్సుమల్లి, గణపవరం, చంద్రాల, పొందుగల, చంద్రగూడెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

చాట్రాయి: వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఏపీ కో–ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర మాజీ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయిలో కేక్ కట్ చేశారు. వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి భారీగా టపాసులు కాల్చారు. పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, నాయకులు గద్దం లోకేశ్వరరెడ్డి, దారా రాజు, రాజేష్, సంకు సత్యనారాయణ, పరసా చెన్నారావు, బండి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పోలవరంలో చెలికాని బాబ్జీ, పోతనపల్లిలో కారంగుల వాసు, చనుబండలో మోరంపూడి నాగేశ్వరరావు, చీపురుగూడెంలో ఓబిళ్లనేని వెంకటేశ్వరరావు, అరుగొలనుపేటలో పుచ్చకాయల అప్పిరెడ్డి, జనార్దనవరంలో పామర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముసునూరు: ప్రతి ఒక్కరి గుండెలో వైఎస్సార్ శాశ్వతంగా నిలిచిపోయారని ఎంపీపీ కొండా దుర్గాభవాని అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వేడుకలను నిర్వహించారు. కాట్రేనిపాడులో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కంబాల రాంబాబు, సొసైటీ అధ్యక్షుడు యనమదల రాజా ప్రసాద్, ముసునూరులో మాజీ సర్పంచ్‌లు ఆర్.గోపాలకృష్ణ, టి.సుబ్బారావు ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీలు కె.రాజా నాయన, పి.గంగాధర్, యూత్ అధ్యక్షుడు గూంట్రు రంగారావు వైఎస్ చిత్రపటాలకు నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వేల్పుచర్లలో పార్టీ కార్యకర్తలు దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. గుళ్లపూడి, చింతలవల్లి, రమణక్కపేట, బలివే, కొర్లగుంట, వలసపల్లి గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీల అధ్యక్షులు, సొసైటీల అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో యూత్ సభ్యులు కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. పార్టీ సీనియర్ నేతలు రవి, జి.రామారావు, అనిల్, మాజీ వలంటీర్లు పాల్గొన్నారు.

ముసునూరు: వైఎస్సార్ ప్రతి ఒక్కరి గుండెలో శాశ్వతంగా నిలిచిపోయారని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. గోపవరంలో వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు అధ్యక్షతన వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కంచర్ల వాణి, వైస్ ఎంపీపీలు రాజానాయన, గంగాధర్, ఎంపీటీసీ ఖాలీషా మస్తాన్‌వలీ, మాజీ సర్పంచ్ నందిగం శ్రీనివాస్, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ స్వరూపరాణి, నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బొడ్డురాయి బొమ్మ సెంటర్‌లోని దళితవాడలో వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అంబేడ్కర్ విద్యా అకాడమీ హైస్కూల్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందచేశారు.

ఇబ్రహీంపట్నం: పేదల గుండెచప్పుడుగా వైఎస్సార్ నిలుస్తారని వైఎస్సార్ సీపీ నాయకుడు జోగి రాము, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడపాటి నాగిరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ విగ్రహం వద్ద జోగి రాము, నాగిరెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. మండల పార్టీ అధ్యక్షుడు బొంతా సాంబశివరావు, కోమటి కోటేశ్వరరావు, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, కుంచం జయరాజు, నల్లమోతు మధుబాబు పాల్గొన్నారు. కొండపల్లి బీ కాలనీ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కౌన్సిలర్లు గుంజా శ్రీనివాస్, నాగరాజకుమారి, దయా, ఎం.ఏ.బేగ్, మోటూరు సుధీర్, పోరంకి శ్రీనివాస రావు, కాంద్రకొండ శ్రీను, మోదుగ మోహనరావు, చందా చంటి తదితరులు పాల్గొన్నారు. కిలేశపురంలో వైస్ ఎంపీపీ బాణావత్ నాగ బాలమ్మ, మాజీ సర్పంచ్ తార్యా వైఎస్సార్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బాణావత్ బాలాజీ, తిరుమలనాయక్, దర్శి గోవర్ధనరావు, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు. కొటికలపూడిలో సర్పంచ్ రెంటపల్లి నాగరాజు, దాములూరులో ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు కేక్ కట్ చేసి, వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

జి.కొండూరు: వైఎస్సార్ జయంతిని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జి.కొండూరు పులివాగు పక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకలకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సర్నాల తిరుపతిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావు, కేడీసీసీ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సర్పంచ్ మండల అరుణ, నాయకులతో కలిసి ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తిరువూరులో వేడుకలు

తిరువూరు: పేదల పక్షపాతి వైఎస్సార్ అని కృష్ణా జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి అన్నారు. శాంతినగర్, అశోక్‌నగర్, బోయబజార్, రాజుపేటలలో వైఎస్ విగ్రహాలకు సుధారాణి నివాళులర్పించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ కస్తూరిబాయి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, శీలం నాగనర్సిరెడ్డి, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ రేగళ్ల మోహనరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యరమల రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు తంగిరాల వెంకటరెడ్డి, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, పసుపులేటి శేఖర్‌బాబు, సుందరకుమార్, పరసా సత్యనారాయణ, ప్రకాష్‌రెడ్డి, గత్తం నాగేశ్వరరావు, కలకొండ రవికుమార్, గుడిపూడి నారాయణరావు, దేవిశెట్టి బాలకృష్ణ, అంబటి వెంకటనారాయణరెడ్డి, తిరుమలశెట్టి వేణుబాబు, కాలసాని గోపాల నాగేశ్వరరావు, బండారు పద్మావతి, బండి రవికుమార్, గోపిరెడ్డి, జాకీర్, మస్తాన్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెం: ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారని జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి అన్నారు. మద్దులపర్వ, ముచ్చనపల్లి, శ్రీరామపురం, రెడ్డిగూడెం, రాఘవాపురం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి, కేక్‌లు కట్ చేసి ఘన నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు, మాజీ ఎంపీపీ మైలమాల కాంతారావు, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్స్, సర్పంచులు మల్లాది రాణీ, మతాంగి వెంకటేశ్వరరావు, నాయకులు ఉయ్యూరు భరతకుమార్‌రెడ్డి, బత్తుల వెంకటేశ్వరరెడ్డి, జమలారెడ్డి, కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, నాదెళ్ల శ్రీనివాసరావు, చీపు చెన్నాకేశవరావు, పాలంకి సురేష్‌రెడ్డి, ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి, గుడిసె ప్రభాకరరెడ్డి, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి గోపిరెడ్డి, చిన్నం మోహన్, రామారావు, భీమిరెడ్డి కృష్ణారెడ్డి, ఆదియ్య, గాలిబ్ సాహెబ్ పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జి.కొండూరులో కేక్ కట్ చేస్తున్న సర్నాల తిరుపతిరావు, నాయకులు

ఎ.కొండూరు: చీమలపాడు, రామచంద్రాపురం, పోలిశెట్టిపాడు, కోడూరు, రేపూడి, కంభంపాడు, ఎ.కొండూరు, గొల్లమందల తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి, జెడ్పీటీసీ భూక్య గనియా, వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ, నాయకులు ఏ.బ్రహ్మానందరెడ్డి, టి.వెంకటేశ్వరరెడ్డి, ఏ.వెంకటరెడ్డి, కె.పుల్లారావు, నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు టి.సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గంపలగూడెం గాంధీ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, తోటమూల వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణిలు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. దుందిరాలపాడు, ఊటుకూరు, కొణిజెర్ల తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఊటుకూరు బస్‌స్టాప్ సెంటర్‌లో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జయంతి చేపట్టారు. జెడ్పీటీసీ సభ్యులు కోట సామ్యూల్, పార్టీ జిల్లా కార్యదర్శి కావూరి వినయ్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చెరుకు నరసారెడ్డి, ఆలపాటి ఉమామహేశ్వరరావు, పట్టణ శాఖ పార్టీ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరసింహారావు, ఇడుపులపాటి రాంబాబు, కోట లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ కోట దాసు, బొల్లా కరుణాకరరావు, మండల మహిళా ప్రతినిధి కోట సునీత, సొసైటీ మాజీ అధ్యక్షుడు అల్లు కృష్ణారెడ్డి, చెన్నుపాటి శేషగిరిరావు, మాజీ సర్పంచ్ కొత్తగుండ్ల విశ్వేశ్వరరావు, గొరసాని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తోటమూల(గంపలగూడెం): అనారోగ్యంతో మంచానికే పరిమితమైన మాగంటి అంజిత్ కుటుంబానికి వైఎస్సార్ జయంతి సందర్భంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అమెరికాలో ఉన్న తోటమూలకు చెందిన ఆశా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బుర్రి మోహన్‌రావు నగదును పంపారు. నాయకులు ఇడుపులపాటి రాంబాబు, కోట లక్ష్మీనారాయణలు నగదును అందజేశారు.

తిరువూరురూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. మునుకుళ్ల పీఏసీఎస్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్‌పర్సన్ వెదురు గోపిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రమాడు సర్పంచ్ బొర్రా మాధవి, నాయకులు మోహనరావు, పెద్దవరంలో సర్పంచ్ గద్దె అప్పారావు, వైస్ ఎంపీపీ రాధాకృష్ణ, ఆంజనేయపురంలో సర్పంచ్ మామిడి కుటుంబరావు, ఎంపీటీసీ సభ్యురాలు కోటేశ్వరి, పంచాయతీ వార్డు సభ్యులు, వామకుంట్లలో నాయకులు రామ్మోహన్‌రావు, తీగెల బాబు, మల్లేలలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కలకొండ రవికుమార్, సర్పంచ్ వంగూరి మరియమ్మ, పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తిరువూరులో నివాళులర్పిస్తున్న సుధారాణి తదితరులు



చాట్రాయిలో కేక్ కట్ చేస్తున్న దేశిరెడ్డి



రమణక్కపేటలో వైఎస్సార్ జయంతి వేడుకలు



బొడ్డురాయి బొమ్మ సెంటర్‌లో..



కొండపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



రెడ్డిగూడెంలో వేడుకల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులు

విస్సన్నపేట: సంక్షేమ సారథి వైఎస్సార్ అని ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, మాజీ వైస్‌ఎంపీపీ ఓలేటి దుర్గారావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు, ఉప సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జి.మల్లయ్య, నాయకులు దోర్నాల దామోదరరెడ్డి, రెడ్డి ముత్యాలరావు, ముంగా జయరాజు, జయకర్, కోటా శ్రీను, గొర్రె లాజరస్, పల్లెపాం లక్ష్మయ్య, పిల్లి రాజేష్, దస్తగిరి, ఆలీరహమాన్, చందా, పాల్గొన్నారు. పుట్రేలలో వైఎస్సార్ జయంతిని ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ కారుమంచి స్వాతి, ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, అంజిరెడ్డి, దామోదరరెడ్డి పాల్గొన్నారు. నరసాపురంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు.



చీమలపాడులో జెడ్పీటీసీ భూక్య గనియా, సర్పంచ్ మోర్ల లక్ష్మి ఆధ్వర్యంలో..



అడవినెక్కలంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ గోళ్ల అనూష



గంపలగూడెంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి



మల్లేలలో నివాళులర్పిస్తున్న రవికుమార్, నాయకులు



విస్సన్నపేటలో కేక్ కట్ చేస్తున్న సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ మెర్సీవనజాక్షి

మహాత్ముని సాక్షిగా టీడీపీ కవ్వింపు చర్యలు

ఇబ్రహీంపట్నం: దివంగత నేత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను మహాత్మాగాంధీ సాక్షిగా అడ్డుకోవాలని టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు దిగారు. ఇబ్రహీంపట్నం రింగ్‌సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు చేసిన ఏర్పాట్లు సోమవారం అడ్డుకున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వైఎస్సార్ జయంతి వేడుకలకు హాజరవుతారని ముందుగానే వ్యూహం పన్నిన టీడీపీ వారు వేడుకలు అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. ఉదయం 9.30 గంటలకు పవిత్రసంగమం వద్ద గోదావరి నీళ్లకు జలహారతి ఇచ్చేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ వస్తున్నారని హడావుడి చేశారు. మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తారని వైఎస్సార్ బ్యానర్ వద్దకు చేరుకుని టీడీపీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఇరువర్గాలు అక్కడకు చేరుకోవడంతో ఏక్షణాన ఏం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది. సంయమనం పాటించిన వైఎస్సార్ సీపీ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసులు, మున్సిపాలిటీ సిబ్బందితో బ్యానర్లు, జెండాలు తొలగించారు. మధ్యాహ్నం 12 గంటలకు చేరుకున్న మంత్రి నిమ్మల, ఎంపీ శివనాథ్ మహాత్మునికి నివాళులర్పించకుండానే వెళ్లిపోయారు. వైఎస్సార్ జయంతి వేడుకలను అడ్డుకున్న టీడీపీ నాయకులు చివరకు మంత్రితో పూలమాల వేయించలేకపోయారు. గాంధీ విగ్రహం వద్ద హడావుడి చేసిన టీడీపీ నాయకుల తీరుపై ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. కిలేశపురంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బ్యానర్‌పై ఓ దుండగుడు రాయితో దాడి చేశాడు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో పాక్షికంగా దెబ్బతింది.

ఆకస్మిక తనిఖీల్లో ఎరువులు, విత్తనాల సీజ్

నూజివీడు: విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నూజివీడు డివిజన్‌లోని నూజివీడు, ముసునూరు మండలాల్లో సోమవారం విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు శాఖలకు చెందిన వి.జగదీశ్వరరెడ్డి, టి.నాగ వెంకటరాజు, జి.విద్యాసాగర్, ఏ చాముండేశ్వరి, మధుమోహన్‌లు కలిసి ఈ తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలను, రికార్డులను తనిఖీ చేశారు. మీర్జాపురంలోని సీపీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రూ.1.88 లక్షల విలువైన 558 కిలోల మొక్కజొన్న విత్తనాలను, నూజివీడులోని పెస్టిసైడ్ డీలర్ వద్ద రూ.16,910 విలువ చేసే 38 కిలోల పెస్టిసైడ్స్‌ను, రిటైల్ ఫెర్టిలైజర్ డీలర్ వద్ద రూ.1.94 లక్షల 9.804 మెట్రిక్ టన్నుల ఫెర్టిలైజర్స్‌ను సీజ్ చేశామన్నారు.

• **బీసీ కళాశాల బాలికల హాస్టల్ షిఫ్టింగ్ విరమించుకోవాలి**

మైలవరం: మైలవరంలోని బీసీ కళాశాల బాలికల హాస్టల్ షిఫ్టింగ్‌ను విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యార్థినులను పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ తమ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని విజయవాడలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులకు అందజేశారు. మైలవరంలో బీసీ వెల్ఫేర్ అధికారి హరిబాబుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు సీహెచ్ సుధాకర్, పి.సాయి, ఎం.దివ్య, ఎం.మైత్రి, హర్షిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

• **మట్టి తవ్వకాల అడ్డగింత**

పొందుగల(మైలవరం): మైలవరం మండలం పొందుగల, అనంతవరం గ్రామాల్లో అనుమతులు లేకుండా ఎర్రమట్టి తవ్విన పొక్లెయిన్‌ను, మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అడ్డుకుని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వాహనాలను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మండలంలోని పొందుగల గ్రామంలోని ఎర్రమట్టిని కొంత మంది టీడీపీ నాయకులు అక్రమంగా తవ్వి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టీడీపీ వర్గాల్లో ఆధిపత్య పోరు బహిర్గతమైంది. ఒక వర్గం వారు మరో వర్గంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ ఏఈ శ్రావణితో కలిసి మట్టి తవ్వకాలు అడ్డుకుని, ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

సంక్షిప్తంగా...

• **ఎల్బీఆర్‌సీఈలో ఎన్‌పీటీఈఎల్ సంస్థ ప్రారంభం**

మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ప్రతిభ కనబర్చి ఐఐటీలు, ఐఐఎస్‌సీ కలిపి ఎన్‌పీటీఈఎల్ సంస్థను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌పీటీఈఎల్ ద్వారా ఆన్‌లైన్‌లో పలు కోర్సులు ప్రవేశపెట్టామన్నారు. ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామని చెప్పారు. దీనిపై ఎన్‌పీటీఈఎల్ సంస్థతో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఎన్‌పీటీఐఎల్ సంస్థ ఈ ఏడాది ఏప్రిల్ 27, 28 తేదీల్లో పరీక్షలు నిర్వహించిందని చెప్పారు. అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.రమేష్‌రెడ్డి, డీన్స్ అభినందించారు.

• **చంద్రశేఖరస్వామి దేవస్థానం హుండీ కానుకల లెక్కింపు**

విస్సన్నపేట: స్థానిక గంగాపార్వతి సమేత చంద్రశేఖరస్వామి దేవస్థానంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను విజయవాడ వీరాంజనేయస్వామి దేవస్థానం ఈఓ ఆర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో రెవిన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించారు. 192 రోజులకు గాను రూ.2,02,560లు వచ్చిందని ఆలయ ఈఓ వై.సీతారామయ్య తెలిపారు.

• **పేకాట శిబిరంపై పోలీసుల దాడి**

విస్సన్నపేట: మండలంలోని నరసాపురం గ్రామం వద్ద పేకాట శిబిరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.4,610లు నగదు, మూడు బైక్‌లు స్వాధీనపర్చుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

• **ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి**

తిరువూరు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమించి డీహైడ్రేషన్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తిరువూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి రేష్మా బేగం సూచించారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో వైద్యారోగ్య సిబ్బంది ఐదేళ్లలోపు పిల్లలకు వర్షాల కారణంగా వాంతులు, విరేచనాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. .

• **నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన**

విస్సన్నపేట: స్థానిక భగవాన్ సత్య సాయి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయిసేవాసమితి వద్ద సోమవారం ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ కంటి హస్పిటల్ వైద్యులు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 80 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. ట్రస్ట్ కార్యదర్శి రామశేషు, కోశాధికారి మధుసూదనరావు, క్యాంపు చైర్మన్లు జి.వి.చలపతిరావు, పెనుగొండ రాంబాబు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తిరువూరు డివిజన్
99510 20399 (తిరువూరు,
99122 20544 (నూజివీడు)
90102 23734 (మైలవరం)
Office mail : sakshiads@gmail.com